# నవ్య నీరాజనం

**50** కథలు
కథకుల అంతరంగాలు

సంపాదకుడు

జగన్నాథశర్మ



నూరేళ్ళ తెలుగు కథకు
నవ్య నీరాజనం - 50
నూరేళ్ళ తెలుగు కథకు

నూరేళ్ళ తెలుగు కథకు

# నవ్య నీరాజనం - 50

నూరేళ్ళ తెలుగు కథకు

# నవ్య
# నీరాజనం

**50** కథలు
**50** కథకుల అంతరంగాలు

సంపాదకుడు

**జగన్నాథశర్మ**




**అమరావతి పబ్లికేషన్స్**

సాయిబాబా రోడ్ - గుంటూరు - 522 007

# NAVYA NEERAJANAM

*Editor:* **Jagannadha Sarma**

---

**నవ్య నీరాజనం**

**సంపాదకుడు : జగన్నాథశర్మ**


ప్రథమ ముద్రణ

**నవంబర్ 2013**



**© ఆమోద పబ్లికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్**



లోపలి బొమ్మలు : **పినిశెట్టి**

లే అవుట్ డిజైన్ : **కె. రామకృష్ణ**, సెల్: 81219 10756

ప్రచురణ

**అమరావతి పబ్లికేషన్స్**

4-21-81, చైతన్యపురి, సాయిబాబా రోడ్,

**గుంటూరు**-522 007 ఫోన్: 0863-2333363

సోల్ డిస్ట్రిబ్యూషన్

**విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్**

ప్రతులకు

**విశాలాంధ్ర బుక్‌హౌస్ బ్రాంచీలు**

హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, అనంతపురం,
గుంటూరు, తిరుపతి, ఒంగోలు, హనుమకొండ, కాకినాడ, కరీంనగర్, శ్రీకాకుళం

for eBook: www.kinige.com

**ముద్రణ:** శ్రీ కళాంజలి గ్రాఫిక్స్, హైదరాబాద్

వెల : ₹600/-



# నేనూ, నాన్నా, తెలుగుకథ

**లే**గదూడని భుజాలకెత్తుకుని నాన్నా, పనసకాయని గుండెలకద్దుకుని నేనూ ఇద్దరం కొండెక్కాం. నాన్న ఆయాసపడుతూ నిల్చున్నారు. నేను కూడా ఆయాసపడుతూ నాన్న పక్కనే నిల్చున్నాను. కొండ మీద నుంచి కిందికి చూశాను. అదిగదిగో...అక్కడ ఉంది అగ్రహారం. వంద గడప ఉన్న అంత పెద్ద అగ్రహారం కూడా కాగితం మీద వేసిన బొమ్మలా చిన్నదిగా కనిపించింది. కొండ దిగి, చేరుకోవాలక్కడకి. మా దేవిడీ అక్కడే ఉంది.

అటు అగ్రహారానికీ ఇటు దొరవారిపల్లెకీ మధ్యలో పెద్ద కొండ ఉంది. ఆ కొండ మీదే ఇప్పుడు నేనూ మా నాన్నా నిల్చుని ఉన్నాం. దొరవారి పల్లెలో మా నల్లావు ఈనింది. అదే నాన్న భుజాల మీది లేగదూడ. అక్కడి పల్లె కాయే నా చేతిలోని పనసకాయ.

''పనసకాయ ఆవపెట్టి వండితే ఉంటుందిరా, బలే రుచి'' అన్నారు నాన్న.

''పట్టుకుని పద'' అన్నారు. ఇద్దరం బయల్దేరాం.

చూస్తూండగానే కొండ మీద మబ్బులు కమ్మాయి. టప టపమంటూ ఇంతకో చినుకు పడి, తర్వాత వానగా పుంజుకుంది. తల దాచుకునేందుకు ఎక్కడా ఎలాంటి చోటూ కనిపించలేదు. దాంతో తడిసిపోయాం. దూడని పట్టుకుని నాన్న బలే చిందులేశారు. పనసకాయని పట్టుకుని నేనూ చిందులేశాను కాని, నాన్నంత బాగా వెయ్యలేకపోయాను. తడిసిన బనియనూ, పంచె నాన్న ఒంటిని అంటుకుని కనిపించాయి. నా నిక్కరూ, చొక్కా కూడా నన్నంటుకుని, నీరోడసాగాయి.

పట్టుమని పావుగంట కూడా కురవలేదు, ఆగిపోయింది వర్షం. కొండ మీద నుంచి నీరు ధారలు కట్టి కిందికి ప్రవహిస్తోంది. గులుక్ గులుకంటూ శబ్దిస్తోంది.

''జాగ్రత్తగా దిగు'' అన్నారు నాన్న. వర్షానికి తడిసిన కొండ మీంచి దిగడం చాలా కష్టం. దిగనారంభించాం.

''కథ చెప్పు నాన్నా'' అడిగాను.

''హరికథ చెప్పమంటావా? గిరికథ చెప్పమంటావా?'' అడిగారు.

''అదేదీ వద్దు. తెలుగుకథ చెప్పండి'' అన్నాను.

''తెలుగుకథ కాదు, తెలుగుకథ గురించి చెబుతాను, విను'' అన్నారు నాన్న. చెప్పసాగారిలా.

''తెలుగుకథ ఎప్పుడు పుట్టిందో తెలుసా? మన విజయనగరం గురజాడ అప్పారావుగారు రాశారే కన్యాశుల్కం, అది పుట్టక ముందే తెలుగు కథ పుట్టిం దిరా. కన్యాశుల్కం నాటకంలో రామప్పంతులు 'అది వేరే కథ' అంటాడు. అలాగే ఆ నాటకం చివర్లో 'డామిట్! కథ అడ్డంగా తిరిగింది' అంటాడు గిరీశం. ఈ రెండు మాటలతో కథే ముందు పుట్టి, తర్వాత నాటకం పుట్టిందని గురజాడ చెప్పక చెప్పాడు.''

''అమ్మ ఏమో భారత రామాయణాలప్పుడే కథ పుట్టిందంది.''

''దాని బొంద. పాత చింతకాయపచ్చడి కబుర్లూ అదీను. అప్పుడు పుట్టింది కథ, తెలుగుకథ కాదు. అలాగయితే నిజం చెప్పాలంటే 'ఏడు చేపల కథ'తోనే తెలుగుకథ పుట్టింది.

అనగనగా ఒక రాజు. ఆ రాజుకి ఏడుగురు కొడుకులు. ఏడుగురు కొడు కులూ వేటకెళ్ళారు. ఏడు చేపలు తెచ్చారు...కథ ఉంది చూశావూ, దాన్నే మొదటి తెలుగుకథ అంటాన్నేను. కాదన్నవాణ్ణి చూపించు, కాలూ చెయ్యీ తీసేస్తాను.'' కోపగించుకున్నారు నాన్న.

''ఉన్నాయిరా, పేదరాశి పెద్దమ్మ కథల దగ్గర్నుంచి, పంచతంత్రం కథల దాకా అన్నీ కథలే! కాని, అసలు సిసలు తెలుగుకథ మాత్రం పందొమ్మిది వందల పదకొండులోనే పుట్టింది. కాదన్న గాడిద కొడుకుని చూపించు'' అన్నారు మళ్ళీ. ఆ కోపంలో కాలు జారి పడబోయారు. నిలదొక్కుకున్నా రంతలోనే!

''బరువుగా ఉందా?'' అడిగారు.

''లేదు, చెప్పండి.'' అన్నాను.

''నేను అడుగుతోంది పనసకాయ గురించి, తెలుగుకథ గురించి కాదు'' అన్నారు నాన్న. నేను ఎలాంటి జవాబూ ఈయలేదు.

''ముందో రెండు కథలు రాశాడు గురజాడ. దిద్దుబాటు, దేవుడు చేసిన మనుషుల్లారా...అని. మొదటికథ కథేగాని, అంత బరువేమీ లేదందులో. రెండో కథ దేవుడు చేసిన మనుషుల్లారా లేదూ, అది గొప్పకథ. లక్షణాలన్నీ పుణికి పుచ్చుకుందది'' అన్నారు నాన్న.

పల్లెకి వెళ్తూ, కొండెక్కుతూ నాయుడు కనిపించాడు. నాన్నని పలకరించాడు.

''ఏం పంతులుగారూ, ఎక్కణ్ణుంచి?'' అడిగాడు.

''ఇంకెక్కణ్ణుంచి, మీ పల్లె నుంచే. మా కర్రావు ఈనింది, ఇదిగో దూడ పుట్టింది. ఇంటికి తీసుకుని వెళ్తున్నాను.''

''మరి ఆవు ఏది?''

''వస్తోంది, వెనక వస్తోంది'' అన్నారు నాన్న.

''ఓ దమ్ము లాగుతారా?'' అడిగాడు నాయుడు.

''అడిగిన తర్వాత కాదంటానా?'' అన్నారు నాన్న. నాయుడు జేబులోంచి చుట్టల కట్ట తీశాడు. అందులోంచి నాన్నకి ఒకటిచ్చి, తనొకటి తీసుకున్నాడు. ఇద్దరూ చుట్టలు ముట్టించారు. కాళ్ళ మధ్య దూడను ఉంచుకుని, రాయికి నడుం వాల్చారు నాన్న. అతనికెదురుగా నాయుడు నిల్చున్నాడు. పనసకాయను కింద ఉంచి, అది దొర్లిపోకుండా దానిమీద కాలు ఉంచి నిలబడ్డాన్నేను.

''పంతులుగారూ, కథంటే ఏమిటి? కథానిక అంటే ఏమిటి? రెండూ ఒకటేనా? లేకపోతే తేడా పాడాలున్నాయా?'' అడిగాడు నాయుడు. హఠాత్తుగా నాయుడు అలా అడిగేసరికి నాన్న ఆశ్చర్యపోయారు.

''నీకెందుకివన్నీ?'' నాయుణ్ణడిగారు.

''ఎందుకంటే, మా అబ్బాయి విజయనగరం సంస్కృతకాలేజీలో భాషాప్రవీణ చదువుతున్నాడు కదా, వాడంటాడు, ఇప్పుడు పత్రికల్లో వస్తున్న వాటిని కథలనకూడదు. కథానికలనాలంటాడు. ఆ మాట మీద బొబ్బిలిలో డిగ్రీ చదువుతున్న మా పెద్దమ్మాయికీ, వాడికీ పెద్ద గొడవయిపోయింది'' అన్నాడు నాయుడు.

నాన్న కళ్ళు మూసుకున్నారు. ఏదో గుర్తు చేసుకుంటున్నారనిపించింది. కాస్సేపటికి కళ్ళు తెరిచారు. చెప్పారిలా.

''మొన్నామధ్య ఇంద్రగంటివారు ఓ వ్యాసం రాశారులే! అది మీ వాడు చదివినట్టున్నాడు. నిజమే, మీ వాడన్నది కర్కట్టే! ఇప్పుడు పత్రికల్లో వస్తున్న వాటిని 'కథానిక'లనే అనాలి. అగ్నిపురాణం సాహిత్య మీమాంస చేసింది. అందులో గద్య కావ్య విభాగం గురించి ఏమని ఉందంటే...

ఆఖ్యాయికా కథా ఖండకథా పరికథా తథా

కథానికేతి మన్యంతే గద్యకావ్యం చ పంచధా!!''

''అంటే అర్థం ఏమిటి పంతులు గారు?'' అడిగాడు నాయుడు. నాన్న శ్లోకానికి గాబరాపడి పొగను మింగేశాడేమో ఉక్కిరి బిక్కిరి అయ్యాడు నాయుడు. కన్నీళ్ళతో నాన్నని చూశాడు.

''ఆఖ్యాయిక, కథ, ఖండకథ, పరికథ, కథానిక అని గద్యకావ్యాలు అయిదు రకాలు. ఇందులో 'కథానికే' ఇప్పుడు పత్రికల్లో వస్తున్న కథలు.'' అన్నారు నాన్న.

''మరి నాకు శలవు.'' అన్నాడు నాయుడు. నాలుగు అడుగులు గబగబా వేసి కొండెక్కసాగాడు.

చుట్టని కింద పడేసి గట్టిగా రాసి, ఆర్పేశాడు నాన్న. ముందటి లాగానే దూడని భుజాల మీదికెత్తుకున్నాడు. 'పద'మన్నట్టుగా నన్ను చూశాడు. కాలి కింద ఉన్న పనసకాయను భుజమ్మీదకు ఎత్తుకుని నాన్నని అనుసరించాన్నేను.

''మనం ఎక్కడున్నాం రా?'' అడిగారు నాన్న. సమాధానంగా కిందికీ మీదికీ చూశాన్నేను.

''కొండ మీద మనం ఎక్కడున్నామని నేను అడగటం లేదు. కథ మీద మనం ఎక్కడున్నామని అడుగుతున్నాను. చెప్పు, ఎక్కడున్నాం మనం?''

''గురజాడ దగ్గర ఉన్నాం కాని, కథ తర్వాత సంగతి, ముందు ఇందాక నాయుడుకి చెప్పారే కథానిక గురించి, దాని లక్షణాలు చెప్పండి నాన్నా'' అడిగాను.

మరో శ్లోకం అందుకున్నారాయన.

''భయానకం సుఖపరం గర్భే చ కరుణో రసః

అద్భుతోంఽ తే స్లుక్లపార్థా నోదాత్తా సా కథానికా!! అన్నారు. కథానికకి రెండు బాహ్య లక్షణాలున్నాయిట! అవి, ఒకటి: కథని ఓ అని తెగ లాగకుండా 'భేష్' అన్నట్టుగా పొందిగ్గా చెప్పాలి. రెండు: పెద్ద పెద్ద సమాసాలు, వర్ణనల తోనూ కథ బిగిసిపోకూడదు. అలాగే ఆభ్యంతర లక్షణాలు మూడున్నాయి. ఒకటి: పాఠకుణ్ణి భయ సంభ్రమాశ్చర్యాలకు గురి చేసే విధంగా కథలో విచిత్ర సంఘటనలు ఉండాలి. రెండు: హృదయాన్ని కరిగించే కరుణరస సన్నివేశం ఉండాలి. మూడు: కథాంతం పాఠకుని ఊహకి అందకూడదు. ఇవి కథానిక లక్షణాలు'' అన్నారు నాన్న.

పొదచాటుగా నిలబడి కుక్క ఒకటి చూస్తోంది మమ్మల్ని.

''నాన్నా కుక్క'' అన్నాను దాన్ని చూపించాయనకి. నవ్వారు నాన్న.

''అది కుక్క కాదు, నక్క'' అన్నారు.

''తెలియని వాళ్ళు కథా, కథానిక రెండూ ఒకటే అంటారు. జాగ్రత్తగా రెంటికీ తేడాలు తెలుసుకోవాలి. తెలుసుకుంటే మంచిది'' అన్నారు.

''ఇదంతా కాదు, ఎంత టైంలో చదవగలిగితే కథానిక అంటారు. అది చెప్పండి.'' అడిగాను.

''ఒక్కసారి కూర్చుని చదవడం మొదలుపెడితే పావు గంట నుంచి ముప్పావు గంటలోపు కథానిక అయిపోవాలి.''

''కథానిక దేన్ని చిత్రించాలి?''

''ఒక అద్భుత సౌందర్యాన్ని, లేదంటే ఓ భయంకర దృశ్యాన్ని, కాదంటే ఓ కరుణాద్భుత సన్నివేశాన్ని చిత్రీకరించాలి. ఇదంతా ఎంత క్లుప్తంగా ఉంటే అంత మంచిది'' అన్నారు నాన్న.

''భయానకరసంతో ప్రారంభించి, కరుణరసాన్ని పోషిస్తూ అద్భుత రసంతో క్లుప్తంగా ముగిస్తే కథానిక కాదా?'' అడిగాను నేను.

''ఎందుకు కాదు, భేషుగ్గా అవుతుంది'' అన్నారు.

''కథ దగ్గరకి వస్తే కథాసరిత్సాగరంలో కథాప్రక్రియకు సంబంధించి సోమదేవభట్టు పదిహేడు ముఖ్యమయిన విశేషణాలను పేర్కొన్నాడు. అవి 1.కథ ఉల్లాసాన్ని కలిగించాలి. 2. ఇంపుగా ఉండాలి. 3. మనసును దోచు కోవాలి. 4. విలక్షణంగా ఉండాలి. 5. కరుణాది భావాలను పలికించాలి. 6. వైవిధ్యభావాలను రూపుకట్టాలి.7. ప్రయోజనం కలిగించాలి. 8. కొత్తదై ఉండాలి. 9. చిన్నదై ఉండి, ఆలోచింపజేయాలి. 10. పెద్దదయి ఉండి, ప్రయో జనాన్ని చేకూర్చాలి. 11. మానవాతీతశక్తిని ప్రస్ఫుటించాలి. 12. వినోదాన్ని అందించే చమత్కారాన్ని సొంతం చేసుకోవాలి. 13. నైతికవిలువలు నేర్పాలి. 14. అనుకున్న భావాన్ని ఆవిష్కరించడంతో పాటు ఆలోచనల్ని రేకెత్తించాలి. 15. ఆకట్టుకోవాలి. 16.అర్థచిత్రణ ఉండాలి. 17. అమాయకత్వాన్ని కూడా అక్షరీకరించవచ్చు'' అన్నారు నాన్న.

''ఇవన్నీ ఇప్పుడు రాస్తున్న కథలకు కూడా వర్తిస్తాయా?'' అడిగాను.

''ఎందుకు వర్తించవు. ఎంచక్కా వర్తిస్తాయి. అయితే వర్తింపచెయ్యాలి'' అని, ఆయాసంగా ఉందేమో ఆగారు నాన్న. నేనూ ఆగిపోయాను.

నాన్న ఓ శ్లోకం చదివారు.

''అశ్వం శస్త్రం శాస్త్రం వీణా, వాణీ నరశ్చ నారీచ,
పురుష విశేషం ప్రాప్య హి, భవంతి యోగ్యా అయోగ్యాశ్చ.

అంటే అర్థం ఏమిటో తెలుసా?

గుర్రం, ఆయుధం, శాస్త్రం, వీణ, శబ్దాలు, పురుషులు, స్త్రీలు... అంతా తాము ఆశ్రయం పొందిన వారి సామర్థ్యాలకు అనుగుణంగానే యోగ్యమయి నవీ, అయోగ్యమయినవిగా ప్రచారమవుతాయి. వాటిలో  ఇప్పుడు కథ – కథానికను కూడా మనం చేర్చుకోవచ్చు'' అని నవ్వారు నాన్న. తర్వాత మామూలు కథల గురించీ, మంచి కథల గురించీ, గొప్ప కథల గురించీ చాలా విషయాలు చెప్పారు. నాన్న చెబుతూంటే నేను వింటూ ఇద్దరం కొండ దిగిపోయాం. అగ్రహారానికి చేరుకున్నాం. దేవిడీలోనికి ప్రవేశించాం. నా చేతిలో పనసకాయను అమ్మ అందుకుంది. నాన్న భుజాల మీది దూడను అన్నయ్య అందుకున్నాడు. ఇద్దరం తేలికపడ్డాం.

ఆనాడు పనసకాయను అమ్మకు అందించి తేలికపడ్డానేమోగాని, నాన్న చెప్పిన కథను భుజాలకెత్తుకుని, నేటికీ తేలికపడలేకపోతున్నాను. ఆ బరువును దించుకునే క్రమంలోనే రచయితనయ్యాను. సంపాదకుణ్ణయ్యాను. సంపాద కునిగా నాకు తెలిసింది కొంత. తెలుసుకోవాల్సింది కొండంత ఉండడంతో గొప్ప కథలూ, గొప్ప కథకుల గురించి నేను తెలుసుకోవడమే కాదు, పాఠకులకు కూడా తెలియజేస్తే బాగుంటుందనిపించింది. అనిపించి, ఆంధ్రజ్యోతి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వేమూరి రాధాకృష్ణగారి ప్రోత్సాహంతో నవ్య వీక్లిలో 'నవ్యనీరాజనం' ప్రారంభించాను. రెండు వందల వారాల పాటు నిరాటం కంగా ఈ శీర్షికను కొనసాగించాను. విశేషాదరణ లభించింది. ఎందరో మెచ్చు కున్నారు దీన్ని. వారు మెచ్చుకున్న యాభైమంది కథకుల ఇంటర్వ్యూలనూ, యాభై కథలనూ తొలి విడతగా ఎంపిక చేసి ఈ పుస్తకాన్ని తీర్చిదిద్దాను. దీన్ని ఇలా తీర్చిదిద్దడంలో ప్రముఖ రచయిత, ప్రచురణకర్త శ్రీ వల్లూరు శివప్రసాద్ సహకారం మరువలేనిది. తమ ఇంటర్వ్యూలనూ, కథలనూ ఇలా ఈ పుస్తక రూపంలో ప్రచురణకు అంగీకరించిన రచయితలకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ...

మీ

అక్టోబర్ 27, 2013 **జగన్నాథశర్మ**

హైదరాబాద్ ఎడిటర్: నవ్యవీక్లి



# కథానీరాజనం

***'రచయితను కలుసుకుంటే అతని అభిప్రాయాలు తెలుసుకో!***
***నీ అభిప్రాయాలు చెప్పకు.'***

**–జాన్ రస్కిన్**

కథ, నవల, కవిత, నాటకం ఇలా ఏ ప్రక్రియలోనైనా విశేష కృషి చేసిన రచయిత, పాఠకుల అభిమానాన్ని పొందుతాడు. రచయితను పాఠకుడు అభిమానిస్తున్నకొద్దీ, వ్యక్తిగతంగా ఆ రచయిత పట్ల ఆసక్తిని కనబరుస్తాడు. రచయిత అలవాట్లు, అభిరుచులు, ఆశయాలు, ఆదర్శాలు, ప్రేరణలు, దృక్పథం, వ్యక్తిత్వం మొదలైన అనేక విషయాలు తెలుసుకోవాలని ఉబలాటపడతాడు. ఆ ఉబలాటాన్ని కొంతయినా తీర్చేందుకు ఈ నవ్య నీరాజనం దోహదం చేస్తుందని నేను నమ్ముతున్నాను.

50 మంది ప్రముఖ రచయితల ఆలోచనలు, ఆకాంక్షలు, వారికిష్టమైన కథలను ఆవిష్కరించిన గొప్ప పుస్తకం ఇది. దీనిని నవ్యవీక్లి సంపాదకుడు శ్రీ ఎ.ఎన్.జగన్నాథ శర్మ రూపకల్పన చేశారు. దీనిని ప్రచురించే అవకాశాన్ని మాకు కల్పించిన ఆంధ్రజ్యోతి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వేమూరి రాధాకృష్ణ గారికి, జగన్నాథశర్మగారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాం.

ఈ పుస్తకంలో తమ ఇంటర్వ్యూలను, కథలను ప్రచురించడానికి సహృదయంతో అనుమతించి సహకరించిన ప్రముఖ రచయితలకు, ఆ రచయితలను ఇంటర్వ్యూలు చేసిన సాహితీ మిత్రులకు కూడా కృతజ్ఞతాభివందనాలు. రచయితల రేఖా చిత్రాలను సజీవంగా తీర్చిదిద్దిన ప్రముఖ చిత్ర కారులు పినిశెట్టి గారికి ప్రత్యేక వందనాలు.

పుస్తకాన్ని ఆకర్షణీయంగా రూపకల్పన చేసిన కె. రామకృష్ణగారికి, ప్రచురణలో సహకరించిన వాసిరెడ్డి నవీన్‌గారికి ధన్యవాదాలను తెలుపుకుంటున్నాను. ఈ పుస్తకం పాఠకుల, రచయితల ఆదరాభిమానాల్ని అందుకుంటుందని ఆశిస్తూ...

మీ

**– వల్లూరు శివప్రసాద్**

# కథా నీరాజనం


| | | | |
|---|---|---|---|
| 1. కాళీపట్నం రామారావు | – | అర్థం కాని మానవ గాథ | 1 |
| 2. ఆవంత్స సోమసుందర్ | – | సంచారిణీ దీపశిఖ | 11 |
| 3. మునిపల్లె రాజు | – | సవతి తమ్ముడు | 29 |
| 4. సి.రామచంద్రరావు | – | కంపెనీ లీజ్ | 41 |
| 5. భరాగో | – | ముద్ర | 55 |
| 6. అబ్బూరి ఛాయాదేవి | – | స్పర్శ | 67 |
| 7. భమిడిపాటి జగన్నాథరావు | – | మువ్వలు | 75 |
| 8. పోరంకి దక్షిణామూర్తి | – | చంద్రవంక | 89 |
| 9. సి.ఎస్.రావు | – | పేవ్‌మెంట్ | 101 |
| 10. మంజుశ్రీ | – | వానలో తడుస్తున్న మనిషి | 111 |
| 11. గూడూరి సీతారాం | – | లచ్చి | 123 |
| 12. చాగంటి తులసి | – | స్వర్గారోహణ | 135 |
| 13. శ్రీపతి | – | బెనారస్ చిత్రాలు | 147 |
| 14. పెద్దిభొట్ల సుబ్బరామయ్య | – | ఏస్‌రన్నర్ | 165 |
| 15. శీలా వీర్రాజు | – | ఏటిపాలైన యవ్వనం | 179 |
| 16. కొలకలూరి ఇనాక్ | – | లేబరోళ్ళు | 191 |
| 17. కేతు విశ్వనాథరెడ్డి | – | దాపుడు కోక | 205 |
| 18. కలువకొలను సదానంద | – | ఉప్పులేని కూడు | 215 |
| 19. నగ్నముని | – | సిమెంటు సంతతి | 223 |
| 20. పి. సత్యవతి | – | నటనలు చాలునులే | 231 |
| 21. డి.వెంకట్రామయ్య | – | మనుషుల్ని తినేవాళ్ళు | 243 |
| 22. విహారి | – | స్పృహ | 253 |
| 23. అంపశయ్య నవీన్ | – | ఫ్రమ్ అనూరాధా... విత్ లవ్ | 263 |
| 24. ముదిగంటి సుజాతారెడ్డి | – | గుడిసెలు... గుడిసెలు | 281 |
| 25. సింగమనేని నారాయణ | – | జూదం | 295 |
| 26. పతంజలి శాస్త్రి | – | జిర్రున | 309 |
| 27. కె.వివేకానందమూర్తి | – | నేను చూసిన నక్షత్రం | 329 |
| 28. ఆరి సీతారామయ్య | – | మార్పు | 341 |

| | | | |
|---|---|---|---|
| 29. వి.రాజారామమోహనరావు | – | రాబందుల నీడ | 357 |
| 30. అర్నాద్ | – | రిక్షా ప్రయాణం | 371 |
| 31. శాంతి నారాయణ | – | ఉక్కుపాదం | 389 |
| 32. కె.వరలక్ష్మి | – | గాజు పళ్లెం | 407 |
| 33. బి.ఎస్.రాములు | – | వారసత్వం | 421 |
| 34. రామా చంద్రమౌళి | – | నగర వీధుల్లో... | 437 |
| 35. ఓల్గా | – | తోడు | 453 |
| 36. చిలుకూరి దేవపుత్ర | – | రెండు రెళ్ళ నాలుగు | 467 |
| 37. బండి నారాయణస్వామి | – | చమ్కీదండ | 481 |
| 38. అల్లం రాజయ్య | – | మనిషి లోపలి విధ్వంసం | 491 |
| 39. వేదగిరి రాంబాబు | – | ఇది ఒక్కరాత్రి కథ కాదు | 513 |
| 40. అట్టాడ అప్పల్నాయుడు | – | వాళ్లు | 527 |
| 41. పాపినేని శివశంకర్ | – | చివరి పిచ్చిక | 543 |
| 42. వల్లూరు శివప్రసాద్ | – | గిట్టుబాటు | 555 |
| 43. జగన్నాథశర్మ | – | తెగిపడిన పావురం రెక్క | 565 |
| 44. విశ్వపతి రామకృష్ణమూర్తి | – | కార్తికేయుని కీర్తికాయం | 581 |
| 45. వంశీ | – | నల్ల సుశీల | 593 |
| 46. మధురాంతకం నరేంద్ర | – | ఒక యింద్రధనస్సు విరిసేముందు | 603 |
| 47. డా॥ వి.చంద్రశేఖరరావు | – | చిట్టచివరి రేడియో నాటకం | 617 |
| 48. తుమ్మేటి రఘోత్తమరెడ్డి | – | చావువిందు | 631 |
| 49. సయ్యద్ సలీం | – | లాకులు | 651 |
| 50. కుప్పిలి పద్మ | – | యిన్‌స్టెంట్ లైఫ్ | 665 |



# ‘యజ్ఞం’ రాసి కథకుణ్ణి అయ్యాను

**–కాళీపట్నం రామారావు**

కథాభిమానులంతా కా.రా మాస్టారిగా ఆత్మీయంగా పిలిచే కాళీపట్నం రామారావుగారు, తెలుగు కథను పరిపుష్టం చేసిన వారిలో ప్రముఖంగా పేర్కొనదగినవారు. ఎక్కువ కథలు రాయకపోయినా, తెలుగులో గొప్ప కథలు రాసే ఘనతను దక్కించుకొన్న కొద్దిమంది కథకుల్లో నిస్సందేహంగా కా.రా ఉంటారు. వీరి కథల్లో గొప్ప కథలు చాలా వున్నాయి. యజ్ఞం, ఆర్తి, భయం, చావు, కుట్ర, నో రూమ్, పలాయితుడు మొదలైనవి. వీరి ‘యజ్ఞం’ కథ మీద విశేషమైన చర్చలు జరిగాయి.

శ్రీకాకుళంలో ‘కథా నిలయం’ స్థాపించి సాహిత్యానికి ఎంతో సేవ చేస్తున్నారు. ‘యజ్ఞంతో తొమ్మిది కథలు’ అనే పుస్తకానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు (1996), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక మండలి వారి ‘హంస అవార్డు-99’ అందుకున్నారు.

**ఇంత అభిమాన క'థనం'ఎక్కడిది?...**

'జీవితంలో కొన్ని పనులు జరుగుతుంటాయి. చెడ్డవి, మంచివి కూడా. వాటిగురించి మాట్లాడేటపుడు చెడ్డవి జరగడానికి కారణం ఇతరులో, ఇతర పరిస్థితులో అనేస్తుంటారు. మంచి జరిగితే అది తానే చేసినట్టు మాట్లాడుతారు. మొదటి దాని సంగతి అలా వుంచండి. రెండో వాటి విషయానికొస్తే మన ప్రమేయం కొంత వున్నా, మనం చేసే ప్రతీ మంచి పని వెనుకా ఎంతో మంది మంచివారి ప్రభావం వుంటుంది. అంతేకాదు స్థల, కాలాదుల ప్రమేయమూ ఉంటుంది. ఆనాటికి మనమున్న ప్రాంతపు రాజకీయ, సామాజిక పరిస్థితుల ప్రభావమూ చాలా వుంటుంది. ఇది ఇప్పటి నా అవగాహన.

**నేను అనుకోవడం...**

1. నేను 1924లో పుట్టాను. అలా కాకుండా మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత లేకా అంతకన్నా వెనక పుట్టుంటే 'యజ్ఞం' లాంటి కథలు రాయగలిగేవాన్ని కాదు.

2. నా జన్మస్థలం శ్రీకాకుళం-విజయనగరంల మధ్య రోడ్డుకు సముద్రానికి వుండే 'కరవాకుపట్టి'. అక్కడ కాకపోయివుంటే 'ఆర్తి'లాంటి కథలు రాయలేకపోయేవాన్ని.

3. నాన్న ఏడూర్లకు కరణం. అమ్మ పుస్తకం చదివేపాటి అక్షరజ్ఞానం వున్నామె. అలనాటి గ్రంథాలయోద్యమ ప్రభావంతో చిన్నదే అయినా మా ఊర్లో ఒక గ్రంథాలయం ఏర్పడింది. మా తండ్రి గ్రామకరణమే అయినా ఆనాటి ఒక మహామనీషికి, పండితునికి రక్త బంధువు. వారి కుటుంబంతో మా కుటుంబానికి రాకపోకలు తెగిపోయినా ఆ మేనమామ ప్రభావం నాన్నపైవుండేది. వీధి చదువు, నాలుగోతరగతి దాటకపోయినా స్వయం కృషితో ఇతిహాసాలు, ప్రబంధాలు చదివి అర్థం చేసుకోగలిగే స్థితికి రాగలిగారు. మా అమ్మానాన్నలకు పుస్తకాలు చదివే అలవాటు లేకుంటే, ఊళ్లో గ్రంథాలయమే లేకుంటే నా చదువు పరీక్షలకే పరిమితమయ్యేది.

4. బాల్యంలో మా పెత్తల్లి కథలు చెప్పకుంటే, ఇంకో ఊర్లోవుండే దొడ్డమ్మ ఇంట్లో పాతకాలపు కథల పుస్తకాలే లేకుంటే ఈనాటికీ కథపై కొనసాగుతున్న నా మమకారం ఇంకోలా వుండేదనుకుంటాను.

ఈ నేపథ్యంలో చదువుతో ఆరంభమయిన నా సాహితీయాత్ర 1942లో రచనా రంగాన్ని కూడా భాగం చేసుకుంది. రచన 1942లో ఆరంభించి రాసి... రాసీ, చింపీ... చింపే దశ దాటి 1943లో చిత్ర గుప్తలో 'కార్డుకథ'గా అచ్చుముఖం చూసింది. ఆనందవాణి, తెలుగు స్వతంత్ర, రూపవాణి మొదలైన పత్రికలను దాటి ఆనాటి ప్రతిష్టాత్మక పత్రికలు ఆంధ్రపత్రిక, భారతి, ఆంధ్రపత్రిక ఉగాదిసంచికలలో స్థానం సంపాదించుకుంది. నా రచనలు ఈ స్థాయికి చేరుకోడానికి కూడా బాటలు వేసి నడిపించిన పరిస్థితులు, ప్రభావాలు వున్నాయి.

పద్దెనిమిదేళ్ల వయసులో గుర్తింపుకోసం అల్లల్లాడే ప్రాణికి...! మార్గదర్శకత్వం చేసేలా ఏ అనుభవజ్ఞుని అండా లభించని పరిస్థితులలో నా ప్రయత్నాలు బహుముఖంగా సాగాయి. ఒక నవల రాసే ప్రయత్నం... పెన్సిల్ డ్రాయింగ్‌తో బొమ్మలు గీసే ప్రయత్నం... బంక మట్టితో శిల్పాలు తయారు చేయాలనే ప్రయత్నం... హార్మోని, మద్దెల వంటి వాయిద్యాలు నేర్చుకునే ప్రయత్నం... కవిత్వం రాయాలనే ప్రయత్నం... ఇలా ఎన్నెన్ని పోకడలు పోవాలో అన్నీ పోయింది. ఈ విపరీతాలని గమనించి నాన్న మందలించారు. ఏదో ఒక దానిమీదే దృష్టిపెట్టమన్నారు. ఒక స్థాయికెదిగాక ఇంకేదైనా నేర్చుకోవాలంటే నేర్చుకో అన్నారు.



చుట్టరికానికి విశాఖవెళితే అద్భుతమైన హిందూ రీడింగ్ రూమ్‌లో వేలపుస్తకాలు, వందల పత్రికలు నా కళ్లకు బంధనాలేశాయి. చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తూ అక్కడే వుండిపోయాను. (ఆంధ్ర విశ్వవిద్యాలయ గ్రంథాలయం తారసపడి వుంటే ఉద్యోగాలకు బదులు చదివేవాన్నేమో) ఆఫీసులో పనిచేసినన్ని గంటలు పనిచేసి మిగిలిన సమయం ఎంతైనా చదువుకు చాలేదికాదు. బెంగాలీ మహారచయితల అనువాదాలు, చలం, కుటుంబరావు, శ్రీపాదలను ఆరంభించి నాటి వరకూ రాసినవాడు, రాస్తున్న వాడు అందరూ నన్ను ఉక్కిరిబిక్కిరి చేశారు.

పత్రికల్లో నా వంటి పచ్చి మొగ్గలు రచనలతో సహా పంతులు శ్రీరామశాస్త్రి తరానికి చెందిన సిద్ధహస్తులు రాస్తే వీటన్నిటినీ చదివాను. వీరందరూ ఎలా రాయకూడదో, ఎలా రాయాలో నేర్పిస్తూ వుండేవారు.

ఇంత విషయం బోధపరిచేదేమిటంటే –ఆనాటి మొత్తం కథాసాహిత్య ప్రభావమే నామీద లేకుంటే తెలుగులో మరో శరత్‌బాబులా రాయడానికి ఇప్పటికీ ప్రయత్నిస్తూ, రాయలేక బొక్కబోర్లా పడుండేవాన్ని. తరువాత సత్‌అసత్ సంశయంలా కొట్టుమిట్టాడుతున్న నాకు రావిశాస్త్రి, ఆయన మిత్రుల పరిచయ స్నేహాలు లభించడం రచయితగా నాకొక వరమయ్యింది. నా మంచి కథల పుట్టుక వెనుక నా ప్రమేయం ఎంతవుందో అంతకంటే ఎక్కువగా ఇలా చాలా విషయాల ప్రభావమూ వుందని నేను నమ్ముతున్నాను.

**తనను తాను తెలుసుకుంటూ... ముందుకు నడిపిస్తూ**

నేను కథకున్ని, సాహితీ చరిత్రకారున్ని కాదు. పాశ్చాత్య దేశాల్లో స్టోరీ, షార్ట్‌స్టోరీ ప్రక్రియలు పద్దెనిమిదో శతాబ్దంలోనే లేదా అంతకుముందే పుట్టాయని విన్నాను. తెలుగులో ఆధునిక కథా ప్రారంభం పంతొమ్మిదో శతాబ్దం చివరి దశకంలోనూ, ఇరవైశతాబ్దం ఆరంభంలోనూ పుట్టివుంటుంది. ఈ కథని లోగడ చెప్పిన కథల్నీ పరిశీలిస్తే ఒక ముఖ్యమైన తేడాని గమనించవచ్చు.

మానవ సమాజాల్లో అనూచానంగా వ్యాప్తిలో వున్న కథలను ఒక వాల్మీకో, ఒక వ్యాసమహర్షి రామాయణ కావ్యంలోనూ, భారతేతిహాసాలను సంస్కృతంలో గ్రంథీకరించి వాటికి స్థిరత్వం,

శాశ్వతత్వం కల్పించి వుంటారు. ఉత్తర దక్షిణాల వివిధ భారతీయ భాషల్లో నిష్ణాతులైన మహాకవులు వాటిని ఆయా భాషల్లోకి పునర్నిర్మించి వుంటారు. గ్రంథస్థం చేసిన వారు పైన పేర్కొన్న వారే కానీ ఆ కథల కర్తలు వారు కాదు. అలానే మధిర సుబ్బన్న దీక్షితులు వంటివారు తమ భావుకత, కవితాత్మ భాషా వైదుష్యం జోడించి ప్రజాబాహుళ్యంలో ప్రచారంలో వున్న కథలని అత్యంత హృద్యంగా, కాశీమజిలీ కథలుగా గ్రంథస్థం చేసి వుంటారు.

తక్కిన భాషల సంగతి నాకు తెలియదు గానీ తెలుగులో వచ్చిన తొలిదశ కథలు ప్రతీ దానికీ ఒక కర్తను చూడవచ్చు. అది ఏదో ఒక పత్రికలో ప్రకటింపబడి వుంటుంది. సాధారణంగా ప్రతికథ లోని అంశం తమ జీవితానుభవం నుంచో లేదా ఇరుగుపొరుగుల, బంధువుల జీవితాల నుండో తీసుకున్నదై వుంటుంది. కొన్నింటి కథాంశాలు విన్నవిగా, కన్నవిగా అగుపిస్తాయి. మనిషి శైశవదశలో అనుకరణా, చిలకపలుకులు దాటి భావవ్యక్తీకరణ స్వతంత్రంగా సాగినట్టే ఆనాటి మన కథ శైశవ దశ గడిచింది

ఆంగ్లవిద్యతో బాగా పరిచయం వుండిన గురజాడ, చలం, కుటుంబరావు ఇత్యాదులు, స్వతంత్ర వ్యక్తిత్వమున్న శ్రీపాద మొదలైన వారు కథను నడిపించడం చేత ఉద్యమాల చోదకశక్తికి వస్తు పుష్కలత తోడయ్యింది. ఇక మూడోదశాబ్దంలో ప్రారంభమైన రావిశాస్త్రి నాటికి వస్తుపరంగానే కాకుండా శిల్పపరంగా కూడా బాగా అభివృద్ధి చెందింది. తొలి దశలలో రాసే వాళ్లు, పత్రికల్లో వేసుకునే వాళ్లు, చదువర్లు కూడా అల్పసంఖ్యాక వర్గానికి చెందిన వారే.

స్వతంత్రం అనంతరం విద్యావ్యాప్తి, ప్రచురణ రంగం బాగా పెరుగుతూ రావడంతో రాసేవారి సంఖ్య, చదివే వారి సంఖ్య నగరాల్లోనే కాక గ్రామాల్లో కూడా బాగా పెరిగింది. అయితే కథ విస్తృతి ఇంతగా పెరిగినా ఆనాడు నవలకుండిన ప్రచారం పుస్తక ప్రచురణ రంగాన్ని పూర్తిగా కైవసం చేసుకొని కవితకే కాక కథకి కూడా చోటు లేకుండా చేసింది. ఆ రోజుల్లో ఒక సంవత్సరమంతటకీ వచ్చిన కథాసంపుటాలు, సంకలనాలు మొత్తం పదైనా వుండేవి కావు.

**ఉద్యమంతో పురోగమనం...**

తెలుగు కథ ప్రధాన స్రవంతి ఆది నుంచీ ఏదో ఒక ఉద్యమం ప్రేరణతో ఆ ఉద్యమానికి బాసటగా పురోగమిస్తూ వచ్చింది. మొదట్లో సంఘసంస్కరణలు, అభ్యుదయోద్యమం, విప్లవోద్యమం జనసామాన్యాన్ని ఏ మేరకు చైతన్యవంతం చేసిందో అన్న అంశం పక్కన వుంచితే అట్టడుగు వర్గాల నుంచీ మధ్యతరగతి స్థాయికి ఎదిగి పై స్థాయిలకు అర్రులు చాసే కొన్ని సమూహాలను బాగా చైతన్యవంతం చేయడంతోపాటూ పోరాడితేగానీ ఏమార్పురాదు, ఏ కాస్త సౌకర్యం లభించదు అన్న నిర్ద్వంద్వమైన అవగాహన కలిగించింది. ఫలితంగా స్త్రీవాద, దళితవాద, మైనారిటీవాదం పుట్టి ఎందరెందరో కొత్త రచయిత్రులను, రచయితలను సాహితీరంగంలో ముఖ్యంగా కథారంగంలో ప్రవేశపెట్టింది. ఒకప్పుడు నిశిత దృష్టి, లోతైన అవగాహనాశక్తి, అద్భుతమైన రచనాపాటవం కలిగిన వారు మాత్రమే స్వానుభవం కానిది, ఇతర వర్గాల జీవితాల, ఇతర కులాల జీవితాల, ఇతర ప్రాంతాల జీవితాల కొద్దోగొప్పో పరిచయం ఆధారంగా సత్యానికి, గురికి బారెడుగానో, బెత్తెడుగానో దగ్గరగా చిత్రీకరించేవారు. ఇప్పుడు అంతటి కథా నైపుణ్యం కలిగిన వారు, దాదాపు అంతటి నైపుణ్యం సాధించిన వారందరూ స్వీయ అనుభవం కలవారు ప్రాంతీయ భేదాలకతీతంగా తెలుగుజాతి రాజకీయ, సామాజిక, సంస్కృతీ, సమస్యలు మొదలైన వాటిపై సాధికారికమైన అవగాహన్ని తమ రచనల ద్వారా పెంచే ప్రయత్నం చేస్తున్నారు.

**రాబోయే మార్పులను ఊహించితేనే...**

మానవ అవసరాలు, ఆ అవసరాలకోసం మానవుడు ప్రకృతితోనూ, తోటి మనుషుల తోనూ చేస్తున్న పోరాటం, మానవమేధ కనుగొనబోయే కొత్త ఇన్వెన్షన్స్ ఎలా ఉంటాయో ఊహించగలిగితే తప్ప కథ భవిష్యత్ ఊహించలేము. చాలా కాలం కథలు వినేవాళ్లం, ఆ తరువాత చదివేవాళ్లం, ఇప్పుడిప్పుడే చూస్తున్నాం (టీవీ, సినిమా, నెట్‌లో చూస్తూ చదవడం). ఇలా కొనసాగుతున్నాం. అలా యుగాల క్రితం పుట్టిన కథ ఈనాటి వరకూ సాగుతూనే వస్తోంది. మనుషులందరూ అంతరించి ఇద్దరు మనుషులు మిగిలేంత వరకూ కథ ఏదో రూపంలో వుండాల్సిందే.

**యువకులూ... వినదగునెవ్వరు చెప్పినా**

ఏ కాలంలోనూ నూటికి నూరు కథలు మంచివి అయ్యుండవు. ఇప్పటికి తెలుగులో లక్షా రెండు లక్షల కథలు పత్రికల్లో వచ్చుంటాయి. ఎన్నికథలు మిగిలాయి. పదివేల మందికి పైగా రాశారు. తరువాత తరాలు ఎంతమందిని గుర్తుంచుకున్నాయి? అందుచేత ఇప్పుడొస్తున్న కథల్లో కూడా కలకాలం నిలిచేవి కచ్చితంగా కొన్ని వున్నాయి. పేర్లు చెప్పమంటే జ్ఞాపకశక్తి చాలదు. పెద్దలు చెప్పేమాట వినడం ఒకప్పటి పద్ధతి. స్వతంత్రంగా ఆలోచించి తమ బాటను తామే వేసుకోవడం ఇప్పటి వారి పద్ధతి. వినదగునెవ్వరు చెప్పిన... అనే పద్యం మననం చేసుకుంటే మంచిది. నేను అలానే చేస్తున్నాను'.

# అర్థం కాని మానవ గాథ



–కాళీపట్నం రామారావు
94405 78506

## కథాంతరంగం

**నా**కు పెళ్లైన ఒక సంవత్సరం తరువాత నా పెద్దకొడుకు పుట్టడానికి ఒక సంవత్సరం ముందు ‘అర్థం కాని మానవగాథ’ పేరిట రూపవాణిలో ఓ కథ రాశాను. తండ్రులూ కొడుకుల మధ్య సంబంధం గురించి రాసిన కథది. కథరాయడం చేతకాని దశలో రాసిన కథ. ఇటీవలే కథానిలయంలో నాకు దొరికింది. ఆ తరువాత అందరి మన్నన అందుకున్న నా అన్ని కథల్లాగే ఈ కథ కూడా చాలా మందికి నచ్చింది. ఎందుకు నచ్చిందంటే నా అరవై ఏళ్ల జీవితాన్ని ఎరిగిన సన్నిహితులు, నా పిల్లలు కూడా నా జీవిత గమనాన్ని నిర్దేశించడంలో ఈ కథ ప్రభావం వుందని కచ్చితంగా చెప్పారు. నే రాసిన ఆఖరి కథ ‘అన్నెమ్మ నాయురాలు’ కథ రాయడానికి కావలసినంత కాలం, కొన్ని భోగట్టాలు సరిచూసుకోడానికి అవకాశం వంటివి కొరవడటం వల్లనే ఏడోనెలలో పుట్టిన నెలతక్కువ బిడ్డలా ఇంక్యుబేటర్‌లో వుంది. ఎందరో మహానుభావుల మెప్పులందుకున్న నా యితర కథలతోపాటూ ఇవీ నాకిష్టమైన కథలే.

–కాళీపట్నం రామారావు
కథా నిలయం, విశాఖ బ్యాంకు ‘ఎ’
కాలనీ దరి, శ్రీకాకుళం – 532001

**–కాళీపట్నం రామారావు**

**నా**రాయణగారి తత్వం ఆయన బ్రతికినన్నాళ్లే కాకుండా చనిపోయాక కూడా ఆశ్చర్యకరమే అయింది ఆ గ్రామవాసులకు.

ఇప్పటికి పదిహేనేళ్ల క్రిందట తనూ, భార్యా, యిద్దరు పిల్లలతో వచ్చాడు ఆ గ్రామం. ఆ సరికి పెద్ద కుర్రాడికి ఏడేళ్లూ, చిన్నవాడికి అయిదేళ్లూ వుంటాయి.

సహజ కౌతుక స్వభావులయిన పల్లీయులు అతని చరిత్ర తెలుసుకోడానికి అనేక రకాల ప్రయత్నాలు చేశారు. కాని విఫలులయ్యారు. భోగట్టాలు లాగడంలోనూ, ప్రచారం చేయడంలోనూ అసాధారణ ప్రజ్ఞగల స్త్రీ జనమే – విఫలులయ్యారు.

ఇందులో కిటుకేమంటే నారాయణగారుగాని, ఆయన భార్యగాని ఎన్నడూ ఉబుసుపోక కోసరం బయటకు వచ్చేవారు కారు. పోతే మిగిలిన మార్గం ఆ పిల్లలను కంగించటం. వాళ్లయినా అసాధ్యులుగా గోచరించేవారు. బాతాఖానీకి దించేసరికి ‘పనుందండీ’ అంటూ వెళ్లిపోయేవారు. సుమారు ఆరు మాసాలు యిలా గడిచేయి.

విఫలులైన గ్రామీయులు యీలోగా ఆ కుటుంబపు బాహ్య గోచర ప్రమేయాల నుండీ, అతి ప్రయాసం పైన సాధించిన చిన్నచిన్న భోగట్టాలనుండీ, వాళ్ళ ఊహాగాన నైపుణ్యాన్ని ఉపయోగించీ ఒక కథ అల్లుకుని చెప్పుకుంటూ సంతృప్తి పడి వూరుకున్నారు.

ఆ కథ యిదీ –

‘వాళ్ళు బ్రాహ్మణులు. కాస్త వున్నవాళ్ళేను. సుమారు ఎనభై తొంభై తులాల బంగారం బ్రాహ్మణి వంటి మీద వుంది. ఆయనేదో పెద్ద వుద్యోగమే చేసేవాడట. ఆ యజమానితో రగడ వచ్చి విడిచిపెట్టేసి యిలా వచ్చాడట–’

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2392**

* * *